ట్రాక్టర్ కింద పడి మహిళ మృతి

తొర్రూరు, ఫిబ్రవరి 19: ప్రమాదవశాత్తు ట్రాక్టర్ కింద పడి ఓ మహిళ మృతిచెందిన ఘటన మండలంలోని మడిపల్లి శివారులో జరిగింది. ఎస్సై రాంజీనాయక్ తెలిపిన వివరాల ప్రకారం.. నెక్కొండ మండలం హీంద్య తండాకు చెందిన బానోత్ మంజుల (30) బుధవారం నెల్లికుదురు ఎర్రబెల్లి గూడెం సొసైటీ తండా నుంచి సన్నూరు సుభాష్ తండాకు శుభకార్యానికి ట్రాక్టర్ ఇంజిన్‌పై డ్రైవర్ పక్కన కూర్చుని వెళ్తోంది. మడిపల్లి శివారు పోచమ్మ గుడి వద్ద ట్రాక్టర్ డ్రైవర్ ఒక్కసారిగా రోడ్డు దింపగా మంజుల జారి కింద పడింది. ట్రాక్టర్ డబ్బా టైరు ఆమె పైనుంచి వెళ్లింది. దీంతో అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయింది. ఆమెకు పదేళ్ల పాప, ఏడేళ్ల కొడుకు ఉన్నారు. భర్త ఇటీవల మృతిచెందాడు. తండాలో విషాద ఛాయలు అలముకున్నాయి. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

జీపీలకు నిధుల్లేవ్

- పద్నాలుగు నెలలుగా రూపాయి రాలే..
- నిర్వహణ కష్టంగా ఉందంటున్న గ్రామ పంచాయతీ కార్యదర్శులు
- ప్రజా అవసరాలకు అప్పులు తెచ్చి ఖర్చు
- ఎంపీడీవోకు కార్యదర్శుల సంఘం వినతి

హచ్చు తండాలో ఏడాదిగా వినియోగించని జీపీ ట్రాక్టర్

తొర్రూరు, ఫిబ్రవరి 19: గ్రామ పంచాయతీలను నిధుల కొరత వేధిస్తోంది. నిధుల్లేక గ్రామాల్లో అత్యవసరమైన పనులు నిలిచిపోయాయి. చెత్త సేకరణ ట్రాక్టర్లు నిలిచాయి. తాగునీటి పైపులైన్ల మరమ్మతులు లేవు. వీధిలైట్లు, పారిశుధ్యం, ట్రాక్టర్ ఈఎంఐల చెల్లింపు తదితరాల నిర్వహణ లేక పరిస్థితి అస్తవ్యస్తంగా మారింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి నిధులు రాకపోవడంతో కార్యదర్శులు సొంతంగా ఖర్చు చేసి అత్యవసర పనులు చేయిస్తున్నట్లు చెబుతున్నారు. తొర్రూరు మండలంలో 29 గ్రామ పంచాయతీలు ఉండగా నిధుల్లేక నిర్వహణ కష్టంగా మారిందని, వెంటనే నిధులు మంజూరు చేయించాలని కోరుతూ మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవోకు బుధవారం కార్యదర్శుల సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. రూ.2 నుంచి రూ.3లక్షల చొప్పున సుమారు రూ.కోటి వరకు ఖర్చు చేశామని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 14నెలలు గడుస్తున్నా రూపాయి కూడా విడుదల చేయలేదని పేర్కొన్నారు. ఎన్నికల నియమావళి అమలులో ఉన్నందున కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి నిధులు రాక పరిస్థితి మరింత దారుణంగా మారే ప్రమాదం ఉందని వాపోయారు. గ్రామాల్లో ప్రజలు మౌలిక వసతులు కల్పించేందుకు అప్పులు తెచ్చి పనులు చేయిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి గ్రామ పంచాయతీలకు నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ సమస్యను త్వరగా పరిష్కరించాలని కోరారు. లేకుంటే తమ కుటుంబం గడిచే పరిస్థితి లేదని వాపోయారు.

అప్పులు తెచ్చి పెడుతున్నాం

గ్రామ పంచాయతీ కార్యదర్శులం అప్పులు తెచ్చి ప్రజా అవసరాలకు ఖర్చు పెడుతున్నాం. రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడి 14 నెలలు గడుస్తున్నా రూపాయి కూడా విడుదల చేయలేదు. ఒక్కో కార్యదర్శి సుమారుగా రూ.లక్ష నుంచి రూ.2లక్షల వరకు అప్పులు తెచ్చి పెట్టారు. ఇప్పుడు మిత్తి కట్టలేక ఇబ్బందులు పడుతున్నాం. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే నిధులు విడుదల చేయాలి.

– తాండల ఆంజనేయులు, జీపీ కార్యదర్శుల సంఘం తొర్రూరు మండల అధ్యక్షుడు

ఎంపీడీవోకు వినతిపత్రం అందజేస్తున్న కార్యదర్శులు

రైస్ మిల్లుల్లో తనిఖీలు

సాయి రైస్‌మిల్లులో తనిఖీ చేస్తున్న అదనపు కలెక్టర్ వీరబ్రహ్మచారి

మహబూబాబాద్ రూరల్, ఫిబ్రవరి 19 : పట్టణంలోని సాయి, జగదాంబ రైస్‌మిల్లులను బుధవారం అదనపు కలెక్టర్ వీరబ్రహ్మచారి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయన 2024 ఖరీఫ్ సీజన్‌కు సంబంధించిన సీఎంఆర్ లక్ష్యాలను నిర్లక్ష్యం చేయొద్దని సూచించారు. మిల్లింగ్‌కు సంబంధించి పూర్తి వివరాలను క్రమం తప్పకుండా నమోదు చేయాలన్నారు. జిల్లా యంత్రాగం, సంబంధిత శాఖల అధికారులు రైస్ మిల్లులను తనిఖీ చేయాలని ఆదేశించారు. జిల్లా పౌరసరఫరాల అధికారి ప్రేమ్‌కుమార్, డీఎం సివిల్ సప్లై కృష్ణవేణి పాల్గొన్నారు.

యువత ఉపాధి సృష్టించుకోవాలి

రెస్టారెంట్‌ను ప్రారంభిస్తున్న సీఐ రాజ్‌కుమార్

మరిపెడ, ఫిబ్రవరి 19: యువత ఉపాధిని సృష్టించుకొని, వ్యాపార రంగంలో రాణించాలని సీఐ రాజ్‌కుమార్‌గౌడ్ అన్నారు. పురపాలక సంఘం పరిధిలోని రాజీవ్‌గాంధీ సెంటర్‌లో ఏర్పాటు చేసిన రెస్టారెంట్‌ను సీఐ బుధవారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ యువత చెడు మార్గంలో వెళ్లకుండా సరైన అవకాశాలు అందిపుచ్చుకోవాలని సూచించారు. మాజీ కౌన్సిలర్ ఉరుకొండ శ్రీనివాస్, సర్దార్ పాల్గొన్నారు.

బాల్యమిత్రుడికి ఆర్థికసాయం

ఆర్థికసాయం అందజేస్తున్న స్నేహితులు

నెల్లికుదురు, ఫిబ్రవరి 19: మండలంలోని రామన్నగూడెంలో అనారోగ్యంతో బాధపడుతున్న బాల్యమిత్రుడికి రూ.11వేల ఆర్థిక సాయం అందజేశారు. గ్రామానికి చెందిన భూతం నాగయ్య కొద్దికాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. చిన్ననాటి మిత్రులు కాశమల్ల అశోక్, కాగిత శ్రీను, పాశం అశోక్, ఆకుతోట అశోక్, మల్యాల యాకేందర్, బీమయ్య, కొయ్యడి సుధాకర్, కర్ణాకర్, లెనిన్, శ్రీను బుధవారం బాధితుడి పరామర్శించారు.

జైభీమ్ యూత్ ఆధ్వర్యంలో ఆర్థికసాయం

ఆర్థికసాయం అందజేసిన జై భీమ్ యూత్ సభ్యులు

కేసముద్రం, ఫిబ్రవరి 19: మండలంలోని కల్వల గ్రామానికి చెందిన యాకన్న ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా జైభీమ్ యూత్ ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి ఆర్థికసాయం అందజేశారు. నిరుపేద కుటుంబం కావడంతో అతడి భార్య సునీతకు రూ.65,169 అందించారు. పొడేటి దినేష్, ఆరేపు అనూఫ్, వేల్పుల యాకన్న, జల్లె హరీశ్, ఆరెపు చంటి, నరేష్, బొడ్డు మల్లేశ్, దాసరి నరేశ్, మూరుండ్ల పృథ్వీ, నర్ర రత్నం, జల్లె మహేశ్ ఉన్నారు.

'ఉపాధ్యాయ సమస్యలపై పోరాడుతా'

మహబూబాబాద్ రూరల్, ఫిబ్రవరి 19 : ఉపాధ్యాయ సమస్యలపై నిరంతరం పోరాడుతానని నల్లగొండ, వరంగల్, ఖమ్మం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి డాక్టర్ ఏలె చంద్రమోహన్ అన్నారు. బుధవారం పట్టణంలో ఆయన మాట్లాడారు. ఉపాధ్యాయుడిగా, అధ్యాపకుడిగా పనిచేసిన తనకు టీచర్ల సమస్యలపై పూర్తి అవగాహన ఉందన్నారు. తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. రాజేంద్రప్రసాద్, సంపత్‌కుమార్, సుధాకర్, రవి పాల్గొన్నారు.

ఘనంగా శివాజీ జయంతి

గూడూరు: ర్యాలీలో పాల్గొన్న యువకులు

నమస్తే నెట్‌వర్క్, ఫిబ్రవరి 19: ఛత్రపతి శివాజీ మహరాజ్ జయంతి బుధవారం జిల్లా వ్యాప్తంగా ఘనంగా జరిగింది. శివాజీ చిత్రపటాలు, విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. తొర్రూరులో ర్యాలీలో శివాజీ మహరాజ్ అభిమాన సంఘం నాయకుడు పనికర రాహుల్ రాయ్ (బంటి), తంగేళ్లపల్లి అన్వేష్ సట్ల చరణ్ (చంటి), తూర్పాడ్ మెండీస్, బసనబోయిన రాజకుమార్, ఆబోతు మధు యాదవ్, శివ మణి, అన్వేష్ పటేల్ పాల్గొన్నారు. గూడూరులో శివాజీ యువసేన ఆధ్వర్యంలో అరవింద విద్యాలయం కరస్పాండెంట్ పింగిలి శ్రీనివాస్, సాధుసంత్ వాల్యానాయక్, నూనావత్ రమేశ్, కొమ్మాలు, మేరెడ్డి సురేందర్, మల్లేశ్, నాగరాజు, అనిల్ పాల్గొన్నారు. ఇనుగుర్తిలో మల్లికార్జున యూత్ అధ్యక్షుడు వల్లంల రాజేందర్ యాదవ్ ఆధ్వర్యంలో నివాళులర్పించారు. పెద్దవంగరలో శివాజీ చిత్రపటానికి ఎంఈవో బీ శ్రీనివాస్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లు అందించారు. కేసముద్రం మండలం పెనుగొండలో శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సీరోలు మండలం కాంపల్లిలో ఛత్రపతి మహాసేన ఆధ్వర్యంలో బత్తిని వినోద్ నేతృత్వంలో జీపీ కార్యాలయం నుంచి బస్టాండ్ సెంటర్ వరకు యువకులు ర్యాలీ నిర్వహించారు.

కళాకారుల పుట్టినిల్లు.. మానుకోట

మున్సిపల్ మాజీ చైర్మన్ రామ్మోహన్ రెడ్డి, సినీ సంగీత దర్శకుడు భోలేషావళి

మహబూబాబాద్ రూరల్, ఫిబ్రవరి 19 : కళాకారులకు పుట్టినిల్లు మానుకోట జిల్లా అని మున్సిపల్ మాజీ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి, సినీ సంగీత దర్శకుడు భోలేషావళి అన్నారు. మంగళవారం పట్టణంలోని పెరుమాండ్ల జగన్నాథం భవనంలో జబర్దస్త్, సినీ ఆర్టిస్ట్ రాజమౌళికి న్యూలైఫ్ థియోలాజికల్ యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ అందుకున్న సందర్భంగా తెలంగాణ సాంస్కృతిక సారథి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గడ్డం రాజమౌళి మారుమూల ప్రాంతమైన జంగిలికొండలో పుట్టి రాష్ట్రం గర్వించే స్థాయికి ఎదిగారన్నారు. మానుకోట చక్రి, భోలే షావళి, రాజమౌళిని కళాకారులను చేసిందన్నారు. సాదుల శ్రీనివాస్, విజయ్‌సారథి, అజయ్, కొమిరె వెంకన్న, శంతన్ రామరాజు పాల్గొన్నారు.

రాజమౌళి దంపతులను సన్మానిస్తున్న కళాకారులు

నేరాల తగ్గింపునకు సమన్వయంతో పనిచేయాలి

మహబూబాబాద్ రూరల్, ఫిబ్రవరి 19 : జిల్లాలో నేరాల తగ్గింపు కోసం అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ అన్నారు. బుధవారం టౌన్ పోలీస్‌స్టేషన్ కాన్ఫరెన్స్‌లో హాల్‌లో కేసులపై జిల్లా పోలీస్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ స్టేషన్‌లోని స్థానిక పరిస్థితులకు అనుకూలంగా ప్రత్యేక ప్రణాళిక రూపొందించుకుని, నేర నియంత్రణకు కృషి చేయాలన్నారు. నేరస్తులను పట్టుకోవటం, పరిశోధనలో సాంకేతిక ఆధారాలైన సీసీ కెమెరాలను ఉపయోగించాలన్నారు. మహిళా సంరక్షణకు చర్యలు తీసుకోవాలన్నారు. సైబర్‌నేరాలపై మరింత అవగాహన కల్పించాలన్నారు. డీఎస్పీ తిరుపతిరావు, సీఐలు, ఎస్సైలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పూనుగొండ్లలో పగిడిద్దరాజు ఆలయంలో మొక్కులు చెల్లిస్తున్న పూజారులు, భక్తులు

పగిడిద్దరాజు ఆలయంలో ప్రత్యేక పూజలు

గంగారం, ఫిబ్రవరి 19: మినీ మేడారం తర్వాత తిరుగువారం జాతర పురస్కరించుకొని మండలంలోని పూనుగొండ్లలోని ఆలయంలో మేడారం వనదేవత సమ్మక్క భర్త పగిడిద్దరాజుకు పెనక వంశీయులు బుధవారం ప్రత్యేక పూజలు చేశారు. ఆలయాన్ని నీటితో శుద్ధి చేసి స్వామిని అలంకరించి పెనక పూజారులు రహస్య పూజలు చేశారు. గ్రామంలోని భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. పూజారులు పెనక బుచ్చిరాములు, రాజేశ్వర్, సురేందర్, సమ్మయ్య పాల్గొన్నారు.

రైతులకు అందుబాటులో యూరియా

'నమస్తే తెలంగాణ' ఎఫెక్ట్

పోలీస్ పర్యవేక్షణలో యూరియా బస్తాల విక్రయం

తొర్రూరు, ఫిబ్రవరి 19: మండలంలో యూరియా కొరతపై మంగళవారం నమస్తే తెలంగాణ దినపత్రికలో ప్రచురితమైన కథనానికి వ్యవసాయశాఖ అధికారులు స్పందించారు. బుధవారం తొర్రూరుకు సుమారు 50 మెట్రిక్ టన్నుల యూరియా తెప్పించారు. మండల వ్యవసాయ అధికారి భాస్కర్ మాట్లాడుతూ రైతులకు ఎరువులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కాగా, యూరియా కోసం రైతులు పెద్ద సంఖ్యలో రాగా పోలీసుల పర్యవేక్షణలో విక్రయించారు. యూరియా బస్తాలను బ్లాక్‌లో విక్రయిస్తున్నారనే ఆరోపణలు వస్తున్నట్లు తెలిసింది.

గురుకులాన్ని తనిఖీ చేసిన కలెక్టర్

విద్యార్థులతో మాట్లాడుతున్న కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్

మరిపెడ, ఫిబ్రవరి 19: మండల కేంద్రంలోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ జూనియర్ కాలేజ్ వసతిగృహంలో కలెక్టర్ అద్వైత్ కుమార్‌సింగ్ బుధవారం రాత్రి తనిఖీ చేశారు. స్టడీ అవర్‌లో ఉన్న విద్యార్థులను పరీక్షల సంసిద్ధతపై అడిగి తెలుసుకున్నారు. పరీక్షలపై భయాన్ని ముందుకు వెళ్లాలని సూచించారు. ప్రతి సబ్జెక్టులో అత్యుత్తమ ప్రతిభ కనబరిచాలని చెప్పారు. పిల్లలకు మెనూ ప్రకారం పౌష్టికాహారాన్ని అందించాలని, వ్యక్తిగత, విద్య తదితర అంశాలు వివరాలపై ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. వసతి గృహంలోని పరిసరాలను నిత్యం సానిటేషన్ చేయాలని, స్వచ్ఛమైన తాగునీటిని అందించాలన్నారు. భోజనం సిద్ధం చేసే సిబ్బంది తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

ఐదు క్వింటాళ్ల నల్లబెల్లం పట్టివేత

మరిపెడ, ఫిబ్రవరి 19: అక్రమంగా తరలిస్తున్న నల్లబెల్లాన్ని పోలీసులు పట్టుకున్నారు. ఎస్సై సతీష్ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని గిరిపురం క్రాస్ రోడ్డు వద్ద పెట్రోలింగ్ చేస్తుండగా ఆటో అనుమానాస్పదంగా కనిపించగా పరిశీలించారు. అందులో 10 బస్తాల్లో 5 క్వింటాళ్ల నల్లబెల్లం, 50కిలోల పటిక స్వాధీనం చేసుకున్నారు. ఆటో సీజ్ చేసి నిందితులు మండలంలోని రేఖ్యతండాకు చెందిన బానోత్ నరేష్, బావోజీగూడెం రెవెన్యూ పరిధిలోని వెంకురామ్ తండాకు చెందిన గుగులోత్ దేవేందర్‌ను అదుపులోకి తీసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

చేపలవేటకు వెళ్లి యువకుడు మృతి

నెల్లికుదురు, ఫిబ్రవరి 19: చేపల వేటకు వెళ్లి ఓ యువకుడు మృతిచెందిన ఘటన మండలంలో జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని మేచరాజుపల్లి శివారు పడమటిగడ్డ తండాకు చెందిన యువకుడు కొందరితో కలిసి బుధవారం ఆకేరువాగులో కరెంట్‌షాక్ పెట్టి చేపలు పట్టేందుకు వెళ్లాడు. ఈ క్రమంలో ప్రమాదవశాత్తు విద్యాఘాతానికి గురై అక్కడికక్కడే మృతిచెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

తాగునీటి ఎద్దడి రాకుండా చర్యలు తీసుకోవాలి

ఇనుగుర్తి: మాట్లాడుతున్న జడ్పీ సీఈఓ పురుషోత్తం

కేసముద్రం/ఇనుగుర్తి/ దంతాలపల్లి, ఫిబ్రవరి 19: వేసవిలో తాగునీటి ఎద్దడి రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని జడ్పీ సీఈవో పురుషోత్తం అన్నారు. కేసముద్రం, ఇనుగుర్తి మండల పరిషత్ కార్యాలయాలను బుధవారం ఆయన సందర్శించారు. రికార్డులను పరిశీలించారు. అనంతరం గ్రామ పంచాయితీ కార్యదర్శుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తాగునీటి సమస్య ఉన్న ప్రాంతాల్లో ప్రత్యామ్నాయ మార్గాలు చూడాలని సూచించారు. ఇంటి పన్నులు సకాలంలో వంద శాతం వసూలు చేయాలని ఆదేశించారు. విధులపై నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎన్నికల నిర్వహణకు సిద్ధంగా ఉండాలన్నారు. కేసముద్రం ఎంపీడీవో క్రాంతి, ఇనుగుర్తి ఇన్‌చార్జి ఎంపీడీవో హరిప్రసాద్ పాల్గొన్నారు. దంతాలపల్లి మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శుల సమావేశంలో ఎంపీడీవో వివేక్‌రామ్ మాట్లాడుతూ వేసవిలో మంచినీటి సమస్య రాకుండా యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసుకోవాలన్నారు. ఎంపీవో అఫ్సర్‌పాషా, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ ప్రదీప్ పాల్గొన్నారు.

ఆదివాసీ మహిళా సంఘం మహాసభ విజయవంతం చేయాలి

కరపత్రాలు ఆవిష్కరిస్తున్న తుడుందెబ్బ నాయకులు

గంగారం, ఫిబ్రవరి 19: ఆదివాసీ హక్కులు కాపాడుతూ ఎస్టీ వర్గీకరణ కోసం కమిషన్ ఏర్పాటు చేయాలని ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ జిల్లా అధ్యక్షుడు సువర్ణపాక వెంకటరత్నం అన్నారు. బుధవారం మండల కేంద్రంలో తుడుందెబ్బ మండల అధ్యక్షుడు పెనక వెంకన్న ఆధ్వర్యంలో ఈనెల 24న తలపెట్టిన ఆదివాసీ మహిళా సంఘం మహాసభ కరపత్రాలు ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ ఎస్టీ వర్గీకరణ కోసం కమిషన్ ఏర్పాటు చేయాలని కోరుతూ ఈనెల 24న మండలకేంద్రంలో నిర్వహించే ఆదివాసీ మహిళా సంఘం మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. తుడుందెబ్బ రాష్ట్ర కార్యదర్శి యాదగిరి, తుడుందెబ్బ మండల ఉపాధ్యక్షులు శ్యామ్‌రావు, దనసరి సారయ్య పాల్గొన్నారు.

సొంత ఖర్చుతో రోడ్డుపై గుంతలు పూడ్చివేత

రహదారిపై గుంతలు పూడ్చుతున్న యువకులు

కురవి(హీరోలు), ఫిబ్రవరి 19: సీరోలు మండలం ఉప్పరిగూడెంలో ప్రధాన రహదారిపై గుంతలను గ్రామానికి చెందిన సముద్రాల బాలయ్య బుధవారం సొంత ఖర్చుతో పూడ్చేయించారు. రహదారిపై ఏర్పడిన గుంతలతో తరచూ ప్రమాదాలు జరుగుతుండటంతో స్పందించిన ఆయన సిమెంట్, కంకర తెప్పించి యువకులతో గుంతలు పూడ్పించారు. దీంతో అతడిని గ్రామస్తులు అభినందించారు. ఆయన గతంలోనూ గ్రామంలో పలు సేవా కార్యక్రమాలు చేశారు.

ఎరువులు అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు

నెల్లికుదురు: తనిఖీలు చేస్తున్న ఏడీఏ శ్రీనివాస్

తొర్రూరు/ నెల్లికుదురు, ఫిబ్రవరి 19: ఎరువులు అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని ఏడీఏ విజయచంద్ర హెచ్చరించారు. బుధవారం తొర్రూరులోని ఎరువుల దుకాణాలను తనిఖీ చేసి రికార్డులు పరిశీలించాలి. ఆయన మాట్లాడుతూ రైతులకు సకాలంలో ఎరువులు అందించాలని, కృత్రిమ కొరత సృష్టించొద్దన్నారు. తొర్రూర్ వ్యవసాయ అధికారి భాస్కర్ పాల్గొన్నారు. నెల్లికుదురు మండల కేంద్రంలోని ఎరువుల షాపులను మహబూబాబాద్ ఏడీఏ శ్రీనివాస్ తనిఖీ చేశారు. ఎరువుల నిల్వలు, రిజిస్టర్లు, బిల్ బుక్‌లు, ఈ-పాస్ మిషన్‌లోని స్టాక్ వివరాలను పరిశీలించారు. ఏఓ ఎస్‌కే యాస్మిన్ టెక్నికల్ ఏవో కే రాజు పాల్గొన్నారు.

శ్రీరాంసాగర్ నీటిని పాకాల ఏటికి విడుదల చేయాలి

గార్ల, ఫిబ్రవరి 19: శ్రీరాంసాగర్ నీటిని పాకాల ఏటికి విడుదల చేయాలని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు కట్టెబోయిన శ్రీనివాస్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పాకాల ఏటి పరివాహక ప్రాంతాల్లో రైతులు పంటలు వేశారని, నీళ్లు లేక వరి పంట ఎండిపోతోందని తెలిపారు. అధికారులు స్పందించి వెంటనే శ్రీరాంసాగర్ నీటిని విడుదల చేయాలని కోరారు. సీపీఐ నాయకులు జంపాల వెంకన్న, మాగం లోకేశ్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

*I, **MUNDADA TARA** (New Name) previously called **TARAKUMARI MUNDADA** (Old Name), W/o **SRINIVAS MUNDADA** R/o H.No: 8-4-90, Sri Krishna Colony, Station Road, Warangal district,-506002, TG Solemnly declare.
NTW-17491

CHANGE OF NAME

*I, **GADE PADMA** (Old Name) H.No. 35-6-312, Vivek Nagar Colony, Gopalpur, Hanumakonda City & Dist-506009, T.G., Have changed my name from **GADE PADMA** to **GODE PADMA** (New Name) W/o **RACHARLA GANAPATHI** for all Purposes.
NTW-6556

సెప్టిక్ ట్యాంక్ క్లినర్

SepTeK

★ సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు.
Cont: 9849145043, 9866584455.
NTW-326545

CHANGE OF NAME

*I, **GARNEPALLI ALANA REDDY** (Old Name) H-NO.2-5-259/502, PJMR Iconia Apartment, Near Kakatiya Mahila College, Nakkalagutta, Hanumakonda city & Dist-506001, T.G, have Changed my name from **GARNEPALLI ALANA REDDY** TO **GARNEPALLI ALANA** (New Name) W/o **GARNEPALLI NARDEEP REDDY.** for all purposes
NTW-6557

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA 9182777563 9182777961
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777135
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

ట్రాన్స్‌ఫార్మర్‌లో కాపర్‌వైర్ చోరీ

నర్సింహులపేట, ఫిబ్రవరి 19: వ్యవసాయ మోటర్లకు విద్యుత్ సరఫరా చేసే 25కేవీ ట్రాన్స్‌ఫార్మర్ కాపర్ వైర్ చోరీకి గురైన ఘటన బుధవారం నర్సింహులపేట జీపీ పరిధి ఎర్ర లచ్చయ్య బంజర గ్రామంలో జరిగింది. ఎస్సై మాలోత్ సురేశ్ తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామ శివారులోని కోటి రెడ్డి వ్యవసాయ పొలంలో ఉన్న 25 కేవీ ట్రాన్స్‌ఫార్మర్‌లో మంగళవారం రాత్రి సుమారు రూ.20వేల విలువైన కాపర్ వైర్‌తోపాటు ఆయిల్‌ను గుర్తుతెలియని వ్యక్తులు అపహరించారు. లైన్‌మెన్ చలమయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

దంతాలపల్లి, ఫిబ్రవరి 19: ఇసుక అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకున్నట్లు ఎస్సై రాజు తెలిపారు. బుధవారం మరిపెడ మండలం రాంపురం గ్రామానికి చెందిన కుంచం మహేశ్ ఇసుక అక్రమంగా తరలిస్తుండగా ట్రాక్టర్ పట్టుకున్నట్లు పేర్కొన్నారు. అతడిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

డిపోలో వృత్తి నైపుణ్యాలపై శిక్షణ

మహబూబాబాద్ రూరల్, ఫిబ్రవరి 19 : ఆర్టీసీ మహబూబాబాద్ డిపోలో బుధవారం డ్రైవర్లు, కండక్టర్లకు పవర్ శిక్షణపై వర్క్‌షాప్ నిర్వహించారు. డిపో మేనేజర్ శివప్రసాద్ మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో సవాళ్లు ఎదుర్కొని రాణించాలంటే శిక్షణ అవసరమన్నారు. వృత్తిలో ప్రతిభ కనబరిచేందుకు శిక్షణ ఉపయోగ పడుతుందని పేర్కొన్నారు. హైర్ బస్సు డ్రైవర్లు, సూపర్ వైజర్లు, ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ మహిళ మృతి

మహబూబాబాద్ రూరల్, ఫిబ్రవరి 19 : చికిత్స పొందుతూ ఓ మహిళ మృతిచెందిన ఘటన మండల శివారులో బుధవారం జరిగింది. రూరల్ ఎస్సై దీపికా రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని మోట్లతండాకు చెందిన బాదావత్ శేల(56) ఈనెల 17న ఉదయం ఇంటి ముందు ముగ్గు వేస్తుండగా ఎద్దు పొడిచింది. బలంగా గాయాలు కాగా కుటుంబ సభ్యులు చికిత్స కోసం ఏరియా హాస్పిటల్‌కు తరలించారు. చికిత్స పొందుతూ బుధవారం మృతిచెందినట్లు పేర్కొన్నారు. భర్త బిక్కు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

వాహనంలో హెచ్ఐవీ పరీక్షలు

దంతాలపల్లిలో వాహనంలో హెచ్ఐవీ పరీక్షలు చేస్తున్న సిబ్బంది

దంతాలపల్లి, ఫిబ్రవరి 19: సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ స్వచ్ఛంద సంస్థ తొర్రూర్ టీఐ ఆధ్వర్యంలో వాహనంలో ప్రజలకు హెచ్ఐవీ (ఎయిడ్స్) నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ మండలి సహకారంతో ప్రజలకు ఎయిడ్స్‌పై అవగాహన కల్పిస్తున్నట్లు సంస్థ ప్రాజెక్టు మేనేజర్ శంతరాజ్ తెలిపారు. కుమారస్వామి, నాగేందర్‌బాబు, యా